ప్రజాశక్తి

సోమవారం 13 మే 2024 | 8 పేజీలు




ఎన్‌టిఆర్



కృష్ణా





విజయవాడ తూర్పు, సెంట్రల్ నియోజకవర్గాల్లో హరిత, యువ, పింక్, విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలు



పోలింగ్ బూత్‌ను సిద్ధం చేస్తున్న సిబ్బంది




సర్వం సిద్ధం

- పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి
- వేలాది మంది పోలీసు బలగాలతో భద్రత
- ఎన్‌టిఆర్ జిల్లాలో 17.04 లక్షల మంది ఓటర్లు, 1,792 పోలింగ్ కేంద్రాలు
- కృష్ణాజిల్లాలో 1768 పోలింగ్ కేంద్రాలు, 15.39 లక్షల మంది ఓటర్లు



విజయవాడ ఐజిఎంసి స్టేడియంలో పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్న సిబ్బంది





సిబ్బందికి సూచనలిస్తున్న సిపి రామకృష్ణ

ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాలో సోమవారం జరిగే పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. ఇందుకు ఆయా జిల్లాల ఎన్నికల యంత్రాంగం ఏర్పాట్లను పూర్తి చేసింది. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సోమవారం ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్ నిర్వహిస్తారు. ఉదయం 7 నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. ఓటు వేసే సమయంలో ఓటు గుర్తింపు కార్డు లేకపోతే 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లాలి. సాయంత్రం ఆరు గంటలకు క్యూలైన్లలో ఉన్నవారందరికి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తారు. ఓటర్లు పోలింగ్ స్టేషన్లకు మొబైల్ ఫోన్లు తీసుకురాకూడదు. ఈవిఎంలకు సంబంధించి ఏవైనా సమస్యలు వస్తే 15 నిమిషాల్లో సరిదిద్దేందుకు అనువుగా ఏర్పాట్లు చేశారు. ఆదివారం ఆయా పోలింగ్ కేంద్రాలకు మెటీరియల్‌ను, సిబ్బందిని తరలించారు.

... పూర్తి వివరాలు 2లో

నోటు కోసం రోడ్డెక్కిన ఓటరు !

గన్నవరం, గుడివాడ వైసిపి కార్యాలయాల వద్ద నిరసన

... వార్త మెయిన్ పేజీలో

చల్లపల్లి నారాయణరావుకు ఘన నివాళి

లోపలి పేజీల్లో

ఉత్సాహంగా జిల్లాస్థాయి చెస్ పోటీలు



బరిలో 207 మంది

- ఎన్‌టిఆర్ జిల్లాలో 113 మంది, కృష్ణాలో 94 మంది
- మచిలీపట్నం ఎంపికి 15 మంది, విజయవాడ ఎంపికి 17 మంది

ప్రజాశక్తి – కృష్ణాప్రతినిధి, విజయవాడ

ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లోని రెండు పార్లమెంట్, 14 అసెంబ్లీ స్థానాలకు సోమవారం జరిగే ఎన్నికల బరిలో మొత్తం 207 అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఎన్‌టిఆర్ జిల్లాలోని విజయవాడ పార్లమెంట్‌తోపాటు ఏడు అసెంబ్లీ స్థానాలకు 113 మంది, కృష్ణాజిల్లాలోని మచిలీపట్నం పార్లమెంట్‌తో పాటు ఏడు అసెంబ్లీ స్థానాల్లో 94 మంది పోటీలో ఉన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ పార్లమెంటు స్థానంలో 17 మంది, అలాగే జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో 96 మంది బరిలో నిలిచారు. విజయవాడ సెంట్రల్ అసెంబ్లీలో 20 మంది, పశ్చిమలో 15 మంది, తూర్పులో 15 మంది, మైలవరంలో 12 మంది, నందిగామలో 9 మంది, తిరువూరులో 12 మంది, జగ్గయ్యపేటలో 13 మంది బరిలో ఉన్నారు. కృష్ణాజిల్లా మచిలీపట్నం పార్లమెంట్ స్థానంలో 15 మంది, జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో 79 మంది పోటీపడుతున్నారు. వీటిలో మచిలీపట్నం అసెంబ్లీలో 14 మంది, పెడనలో 10 మంది, పామర్రులో 8 మంది, అవనిగడ్డలో 12 మంది, పెనమలూరులో 11 మంది, గన్నవరంలో 12 మంది, గుడివాడలో 12 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు.

అన్ని చోట్లా త్రిముఖ పోటీ

ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లోని రెండు పార్లమెంట్, 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో త్రిముఖ పోటీ నెలకొంది. పోటీలో ఉన్న పార్టీలకు చెందిన అభ్యర్థులకు ఆయా పార్టీ గుర్తులు కేటాయించగా, స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల సంఘం నిర్ణయించిన గుర్తులను కేటాయించారు. బ్యాలెట్ పేపర్లో అక్షర క్రమంలో అభ్యర్థుల పేర్లను కేటాయించారు.

కృష్ణా జిల్లా

నియోజకవర్గంపేరు	బరిలో
మచిలీపట్నం పార్లమెంట్	15
గుడివాడఅసెంబ్లీ	12
పెడన	10
మచిలీపట్నం	14
అవనిగడ్డ	12
పామర్రు	08
పెనమలూరు	11
గన్నవరం	12
మొత్తం	**94**
ఎన్‌టిఆర్ జిల్లా	
విజయవాడ పార్లమెంట్	17
జగ్గయ్యపేట	13
తిరువూరు	12
మైలవరం	12
నందిగామ	09
విజయవాడ పశ్చిమ	15
విజయవాడ సెంట్రల్	20
విజయవాడ తూర్పు	15
మొత్తం	**113**





పోలింగ్ కేంద్రాల భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్న సిపి రామకృష్ణ

పోలింగ్ ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-విజయవాడ : పోలింగ్ నేపథ్యంలో సమశ్యాత్మక పోలింగ్ కేంద్రాలు, వాటి వద్ద ఏర్పాటు చేసిన భద్రతా చర్యలను పోలీసు కమిషనర్ పిహెచ్‌డి రామకృష్ణ ఆదివారం పరిశీలించారు. రూరల్ జోన్, మైలవరం సబ్ డివిజన్ పరిధిలోని వెల్వడం, మైలవరం, నందిగామ సబ్ డివిజన్ పరిధిలోని పరిటాల గ్రామాలలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పోలీసు కమిషనర్ రామకృష్ణ పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు, బందోబస్తు విధులను నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. బందోబస్తు సిబ్బంది అవసరాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలని కోరారు. అందుకు పోలీసు వారు ప్రజలకు అండగా ఉంటారన్నారు. నిర్భయంగా ప్రజలందరూ వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. పారదర్శక, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా ఏర్పాటు చేసిన బందోబస్త్ ఏర్పాట్లను మరింత పటిష్ట వంతంగా అమలు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని పోలీసుఅ ధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మైలవరం ఏసిపి మురళి మోహన్, ఇన్స్పెక్టర్లు, ఇతర పోలీస్ అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

సెంట్రల్లో ఎన్నికల అధికారులు వీరే

ప్రజాశక్తి-విజయవాడ: సెంట్రల్ నియోజకవర్గానికి ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా (ఆర్ఓ), విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ వ్యవహరిస్తుండగా, మరో ఆరుగురు అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్స్ (ఎఆర్ఒలు) ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ ఆరుగురు ఎఆర్ఒలు ఏఏ పోలింగ్ స్టేషన్ల పరిధిలో విధులను పర్యవేక్షిస్తున్నారు. సెంట్రల్ నియోజకవర్గంలోని పోలింగ్ స్టేషన్ 1 నుంచి 48వ పోలింగ్ స్టేషన్ పరిధిలో అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్(ఎఆర్ఓ)గా పి శంకర్ బాబు (నార్త్ మండల తహశీల్దార్), సెల్ నెంబర్ 9849903979, అలాగే 49వ పిఎస్ నుంచి 60, 108 నుంచి 139 పిఎస్ వరకు విఎంసి అసిస్టెంట్ సిటీ ప్లానర్ -2 పిమోహన్‌బాబు (సెల్ 9949030940), 61వ పిఎస్ నుంచి 107వ పిఎస్ వరకు చీఫ్ సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి ప్రసాద్ (98665 14209), 142వ పిఎస్ నుంచి 186వ పి.ఎస్ వరకు విజయవాడ సెంట్రల్ మండల తహశీల్దార్ జిఆర్ ఠాగూర్ (9849903993), 187 పిఎస్ నుంచి 230 పి.ఎస్ వరకు విఎంసి ఎస్ఇ బి నరసింహమూర్తి (వర్క్స్) (9866514183), 231 పోలింగ్ స్టేషన్ నుంచి 257 పోలింగ్ స్టేషన్ వరకు అసిస్టెంట్ సప్లై ఆఫీసర్ -3 కెలక్ష్మణబాబు (9398924168) ఎన్నికల విధులను పర్యవేక్షిస్తారని రిటర్నింగ్ అధికారి, నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్‌పుండ్కర్ తెలిపారు.

ఓట్ల కొనుగోలు ?

ప్రజాశక్తి-విజయవాడ : నెల రోజులకుపైగా హోరాహోరీగా ఎన్నికల ప్రచారాన్ని సాగించి శనివారం ముగించిన వైసిపి, టిడిపి నేతలు... ఓటర్లకు గాలం వేసేందుకు పలు రూపాల్లో తాయిలాలను అత్యంత రహస్యంగా పంపిణీ చేసే పనిని కూడా ముగించారు. ఒక్కో ఓటుకు రూ.1000 నుండి రూ.1500 వరకు పోటీలు పడి జోరుగా పంపిణీ చేసినట్లు తెలిసింది. అయినా సంబంధిత ఎన్నికల అధికారుల దృష్టికి రాకపోవడం గమనార్హం. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో నిన్నటి వరకు ఉప్పు నిప్పు లాగా ఉన్న వైసిపి, టిడిపి అభ్యర్థులు ఓటర్లకు డబ్బు పంపిణీ విషయంలో మాత్రం ఒకరికొకరు మ్యాచ్ ఫిక్సింగ్ మాదిరిగా వ్యవహరిస్తున్నట్లు తెలిసింది. ప్రశాంతంగా ఓటర్లకు డబ్బు పంపిణీ చేసుకుందామని, ఒకరు విషయంలో మరొకరు జోక్యం చేసుకోకుండా ఉండేటట్లు ముందుగానే మధ్యవర్తుల ద్వారా చర్చించుకున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. గత రెండు మూడు రోజుల్లోనే వైసిపి, టిడిపి అభ్యర్థులు ఒక్కొక్కరు ప్రాంతాల వారీగా, బల్క్‌గా లెక్క కట్టి రాత్రిపగలు తేడా లేకుండా ఓట్లు కొనుగోలు చేసినట్లు సమాచారం.

సర్వం సిద్ధం



- పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి
- వేలాది మంది పోలీసు బలగాలతో భద్రత
- ఎన్‌టిఆర్ జిల్లాలో 17.04 లక్షల మంది ఓటర్లు, 1,792 పోలింగ్ కేంద్రాలు
- కృష్ణాజిల్లాలో 1768 పోలింగ్ కేంద్రాలు, 15.39 లక్షల మంది ఓటర్లు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, విజయవాడ

ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాలో సోమవారం జరిగే పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. ఇందుకు ఆయా జిల్లాల ఎన్నికల యంత్రాంగం ఏర్పాట్లను పూర్తి చేసింది. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సోమవారం ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్ నిర్వహిస్తారు. ఉదయం 7 నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. ఓటు వేసే సమయంలో ఓటు గుర్తింపు కార్డు లేకపోతే 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లాలి. సాయంత్రం ఆరు గంటలకు క్యూలైన్లలో ఉన్నవారందరికి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తారు. ఓటర్లు పోలింగ్ స్టేషన్లకు మొబైల్ ఫోన్లు తీసుకురాకూడదు. ఈవిఎంలకు సంబంధించి ఏవైనా సమస్యలు వస్తే 15 నిమిషాల్లో సరిదిద్దేందుకు అనువుగా ఏర్పాట్లు చేశారు. ఇందుకుగాను సెక్టార్ అధికారులు, అసెంబ్లీ స్థాయిలో మాస్టర్ ట్రైనర్లు (ఎఎల్ఎంటి)లతోపాటు ప్రతి నియోజకవర్గంలో ముగ్గురు చొప్పున బెల్ ఇంజినీర్లు అందుబాటులో ఉంటారు. ఆదివారం ఆయా పోలింగ్ కేంద్రాలకు మెటీరియల్‌ను, సిబ్బందిని తరలించారు.

ఎన్‌టిఆర్ జిల్లాలో 17.04 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల విధులకు 13,402 అధికారులు, సిబ్బందిని నియమించారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 1,874 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిలో ఐదు స్టేషన్లున్న లొకేషన్లు 43, ఆరు స్టేషన్లున్న లొకేషన్లు 12, ఆరుకంటే ఎక్కువ స్టేషన్లున్న లొకేషన్లు 38 ఉన్నాయి. 1201 నుండి 1500 వరకు ఓటర్లున్న పోలింగ్ స్టేషన్లు 268 ఉన్నాయి. ఈ కేంద్రాల్లో సాయంత్రం 6 తర్వాత కూడా పోలింగ్ జరిగే అవకాశం ఉన్నందున ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆయా పోలింగ్ కేంద్రాలకు మెటీరియల్‌ను, సిబ్బందిని తరలించేందుకు జిపిఎస్ అనుసంధానం చేసిన 459 వాహనాలను ఉపయోగించారు. 176 సెక్టార్ల పరిధిలోని 186 రూట్లను ఏర్పాటు చేశారు. పోలింగ్ స్టేషన్‌లో మొదట పార్లమెంటు, ఆ తర్వాత అసెంబ్లీ ఓటింగ్ కంపార్ట్‌మెంట్లను ఏర్పాటు చేశారు. విజయవాడ ఎంపి స్థానంలో 17 మంది, విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ స్థానంలో 20 మంది పోటీలో నిలవడంతో రెండు బ్యాలెట్ యూనిట్లు ఉపయోగిస్తున్నారు. 17.04 లక్షల ఓటర్లకుగాను 16.86 లక్షల ఓటర్లకు ఇన్ఫర్మేషన్ స్లిప్ (విఐఎస్)లను పంపిణీ చేశారు. వివిధ కారణాల వల్ల వీఐఎస్ పంపిణీ జరగని 22,407 మంది ఓటర్ల సమాచారంతో ఎఎస్‌డి (ఆబ్సెంటీ, షిఫ్టెడ్, ఎక్స్‌పైర్డ్, డూప్లికేట్) జాబితాలను పోలింగ్ స్టేషన్ల వారీగా రూపొందించారు. 65-70 శాతం పోలింగ్ స్టేషన్లలో వెబ్‌క్యాస్టింగ్, 544 మంది మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేశారు. విజయవాడ సెంట్రల్లో 100 శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌క్యాస్టింగ్ ఏర్పాటు చేశారు. 332 సమస్యాత్మక, 267 అత్యంత సమస్యాత్మక కేంద్రాలను గుర్తించారు. ఈ ప్రాంతాల్లో సిఆర్‌పిఎఫ్, సిఐఎస్ఎఫ్, నాగాలాండ్ స్పెషల్ పోలీస్ సిబ్బందిని నియమించారు. 400 వరకు స్ట్రైకింగ్ ఫోర్స్ విధుల్లో ఉంటాయి. మొత్తం 5 వేల మందికిపైగా పోలీస్ సిబ్బంది, 13 కంపెనీల ఆర్మ్డ్ ఫోర్స్‌తోపాటు 1,300 మంది ఎన్ఎస్ఎస్, 100 మంది ఎన్‌సిపి వాలంటీర్లు కూడా సేవలందిస్తున్నారు.

28 ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు

ఎన్‌టిఆర్ జిల్లావ్యాప్తంగా 28 ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి నియోజకవర్గంలోనూ హరిత, యువ, పింక్, విభిన్న ప్రతిభావంతులకు ఒక్కో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

అలాగే కృష్ణాజిల్లాలో 1768 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిలో సమస్యాత్మక కేంద్రాలు 364గా గుర్తించారు. జిల్లాలో 15,39, 460 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. వీరిలో పురుషులు 7,46,071 మంది, మహిళలు 7,93,332 మంది, థర్డ్ జండర్ 57 మంది ఉన్నారు. తొలిసారి ఓటు వేసేవారు 36,712 మంది ఉన్నారు. మొత్తం 1768 పోలింగ్ కేంద్రాల్లో 364 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించారు. ఆయా కేంద్రాల వద్ద మైక్రో అబ్జర్వర్లను నియమించారు. 1256 కేంద్రాల్లో వీడియో గ్రాఫీ(వెబ్ క్యాస్టింగ్) ఏర్పాటు చేశారు. పోలింగ్ నిర్వహణకు 12,448 మంది పోలింగ్ సిబ్బందిని, 412 మంది మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేశారు. 2,145 మంది ప్రొసెడింగ్ ఆఫీసర్లు, 2,145 మంది అసిస్టెంట్ ప్రొసైడింగ్ ఆఫీసర్లు, ఇతర పోలింగ్ అధికారులు 8,119 మంది ఉన్నారు. మొత్తం 43 ఫ్లయింగ్ స్క్వాడు, 51 స్టాటిస్టికల్ టీమలు, 21 వీడియో ఫ్యూయింగ్ టీములు, 46 సర్వైలెన్స్ టీములు, 16 ఎకౌంటింగ్ టీములు ఏర్పాటు చేశారు. పోలింగ్ సిబ్బందితో పాటు పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద నుంచి ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు, పోలింగ్ అనంతరం తిరిగి కౌంటింగ్. కేంద్రాలకు చేర్చేందుకు కష్ణాజిల్లాలో ఆర్టీసి బస్సులతో పాటు, ఇతర ప్రైవేట్ వాహనాలు మొత్తం 473 వాహనాలను వినియోగిస్తున్నారు.

నేటి సాయంత్రం వరకు మద్యం షాపులు మూసివేత

పోలింగ్ ముగిసే వరకు మద్యం షాపులను మూసి ఉంచుతారు. సోమవారం సాయంత్రం 7 గంటల వరకు అన్ని మద్యం షాపులు, బార్లు, క్లబ్బులు, కల్లు అంగళ్లు, హోటళ్లు, రెస్టారెంట్ క్లబ్బులు, ఇతర మద్యం షాపులు మూసి ఉంచి, డ్రై డే పాటించేలా అధికారులు చర్యలు తీసుకున్నారు.

రూ.17.92 కోట్ల మేర సీజర్లు

ఎన్‌టిఆర్ జిల్లాలో ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత నుండి ఈనెల 11వ తేదీ వరకు రూ.13.63 కోట్ల నగదు, రూ.1.14 కోట్ల విలువైన 18,327 లీటర్ల మద్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం రూ.17.92 కోట్ల మేర సీజర్లు జరిగాయి. 950 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు, 319 క్రిటికల్ పోలింగ్ లొకేషన్లలో ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకున్నారు. ఇప్పటి వరకు ఎంసిసి ఉల్లంఘనలకు సంబంధించి 98 కేసులు నమోదు చేశారు.

పోలింగ్ అనంతరం స్ట్రాంగ్ రూమ్‌లకు ఈవిఎంలు

పోలింగ్ అనంతరం జగ్గయ్యపేట, నందిగామ, తిరువూరు నియోజకవర్గాలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ జరిగిన చోటే ఏర్పాటు చేసిన ఇంటర్మీడియెట్ స్ట్రాంగ్‌రూమ్‌ల్లో ఈవీఎంలను భద్రపరుస్తారు. విజయవాడ పశ్చిమ, విజయవాడ సెంట్రల్, విజయవాడ ఈస్ట్, మైలవరం నియోజకవర్గాలకు సంబంధించి ఇబ్రహీంపట్నంలని నోవా, నిమ్రా కళాశాలల్లో 27 స్ట్రాంగ్ రూమ్‌లను ఏర్పాటు చేశారు. అలాగే కృష్ణాజిల్లాలోనూ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్దకే ఓటింగ్ అనంతరం తిరిగి తీసుకొచ్చి భద్రపరుస్తారు.




పెనుగంచిప్రోలులో పోలింగ్ విధుల్లో నిమగ్నమైన సిబ్బంది

కృష్ణాజిల్లాలో 15,39,460 మంది ఓటర్లు ఎన్‌టిఆర్ జిల్లాలో 17,04,077 మంది

ఉమ్మడి జిల్లాలో మచిలీపట్నం, విజయవాడ పార్లమెంటు నియోజకవర్గాలు, 14 శాసనసభ నియోజక వర్గాలున్నాయి. కష్ణాజిల్లాలో మొత్తం 15,39,460 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 7,46,071మందికాగా, మహిళలు 7,93,332 మంది కాగా, థర్డ్ జండర్ 57 మంది ఉన్నారు. అత్యధికంగా పెనమలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో 2,94,9280 మంది ఓటర్లు, అత్యల్పంగా పెడనలో 1,67,564 మంది ఓటర్లున్నారు. గన్నవరంలో 2,79,054 మంది, గుడివాడలో 2,04,271 మంది, మచిలీపట్నంలో 1,96,680 మంది, అవనిగడ్డలో 2,12,331 మంది, పామర్రులో 1,84,632 మంది ఓటర్లు ఉన్నారు. అలాగే ఎన్టీఆర్ జిల్లాలో 17 లక్షల 4 వేల 77 మంది ఓటర్లున్నారు. వీరిలో పురుషులు 8,30,494 మందికాగా, మహిళలు 8,73,427 మంది, థర్డ్ జండర్ 151 మంది ఉన్నారు. అత్యధికంగా మైలవరం అసెంబ్లీ నియోజకవర్గంలో 2,81,732 మంది ఓటర్లు, అత్యల్పంగా జగ్గయ్యపేటలో 2,05,364 మంది ఉన్నారు. తిరువూరులో 2,07,190 మంది, విజయవాడ పశ్చిమలో 2,55,963 మంది, సెంట్రల్‌లో 2,77,724 మంది, తూర్పులో 2,70,624 మంది, నందిగామలో 2,05,480 మంది ఓటర్లున్నారు. సోమవారం పోలింగ్ నేపథ్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇప్పటికే ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేశారు. ఆ స్లిప్పలపై ఓటరు వివరాలతోపాటు నియోజకవర్గం పేరు, పోలింగ్ కేంద్రం వివరాలు ఉంటాయి. ఒకవేళ స్లిప్పులు అందకపోతే ఆన్లైన్లో డౌన్లోడ్ చేసుకోవచ్చు.

ప్రలోభాల జాతర



ప్రజాశక్తి-గన్నవరం : సార్వత్రిక ఎన్నికలకు గంటలే సమయం ఉండటంతో గన్నవరం నియోజక వర్గంలో ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే పనిలో ప్రధాన పార్టీలు నిమగ్నమై య్యాయి. గెలుపే లక్ష్యంగా అడ్డదారులకు దిగాయి. ఓటుకు నోట్లు భారీగా పంపిణీ చేస్తున్నాయి. ఈనెల 10వ తేదీ నుంచి ఇంటింటా డబ్బు పంపిణీ కొనసాగుతుండగా ఆదివారం దానిని వేగవంతం చేశారు. నియోజకవర్గాల్లో దాదాపు 80 శాతం పంపిణీ జరిగింది. ఎన్నికలకు 12 గంటలకు ముందు ఓటర్లు అందరికీ డబ్బు చేరవేసేలా ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు డబ్బు పంపిణీ చేస్తున్నారనే సమాచారం తెలిసినప్పటికీ ఎక్కడా ఆగలేదు. గుట్టుచప్పుడు కాకుండా ప్రలోభాల జాతర కొనసాగుతోంది. అభ్యర్థులకు గెలుపుపై నమ్మకం ఉన్నప్పటికీ, ముందస్తు జాగ్రత్తతో పోటీపడి పంపకం చేశారు. 2019తో పోలిస్తే, 2024 ఎన్నికలు అత్యంత ఖరీదైనవిగా మారాయి. ఈ దుస్థితికి ధనబలం గల నేతలను ఎన్డీఏ, వైసీపీ పోటీకి దించడమేనన్న విమర్శలు న్నాయి. అసెంబ్లీ ఎన్నికల బరిలో వ్యాపార వేత్తలు, పెట్టుబడిదారులు, ఆర్థికంగా బలవంతులు నిలిచారు. వారి నామినేషన్ల సమయంలో వెల్లడించిన ఆస్తులు కోట్లకు పడగ లెత్తాయి. అసెంబ్లీ నియోజక వర్గంలో తీవ్ర స్థాయిలో పోటీ నెలకొంది. రాజకీయ పార్టీల నేతలు డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంపిణీ చేశారు. గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు, విజయవాడ రూరల్ మండలాల్లో కోట్లాది రూపాయలు ఓటర్ల చెంతకు చేరింది. మూడు రోజుల ముందుగానే మండలాలకు డబ్బు చేరినట్లుగా తెలిసింది. అసెంబ్లీలో ఓటుకు రూ.3 వేలు చొప్పున ఓటర్లకు తమ ఏజెంట్లు, కార్యకర్తల ద్వారా అందజేశారు. కొంతమందికి రహస్యంగా ఓటుకు రూ.4 వేలకు పైగా కొన్ని ప్రాంతాల్లో పంపిణీ చేస్తూ డబ్బును విరజిమ్మేనట్లు తెలిసింది. ఇతర రాష్ట్రాల నుంచి డబ్బు కట్టలు, మద్యం సంచులు దిగుమతి అవుతున్నాయట. అట్ట పెట్టెలు, సున్నం బాక్సులు, పీవీసీ పైపుల మధ్యలో డబ్బులు పెట్టెలు దాచి లారీల ద్వారా తరలిస్తున్నారు. వీరవల్లి టోల్ ప్లాజ్ వద్ద జరిగిన లారీ రోడ్డు ప్రమాదంలో రూ.7 కోట్ల డబ్బు కట్టలు వెలుగు చూశాయి. దీనిపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఎన్నికలు ప్రధాన పార్టీలకూ ప్రతిష్ఠాత్మకంగా మరాయి. నియోజక వర్గంలో మహిళలకు అదనంగా గృహోపకరణ వస్తువులను బహుమతులుగా అందజేస్తున్నారు.

ఎన్డీఏ పార్టీ తొలుత పార్టీ సానుభూతి పరు లున్న ప్రాంతాల్లో డబ్బులు పంపిణీ చేశాయి. వైసీపీ కూడా అదే విధానాన్ని పాటించింది. తుదకు ఓటర్ల నుంచి తిరుగుబాటు రావడంతో నియోజకవర్గం అంతా డబ్బు పంపిణీపై అభ్యర్థులు దష్టి పెట్టారు. డబ్బు పంపిణీ చేసే పార్టీ శ్రేణులపైనా నిఘా ఉంచి, అందరికీ చేరిందా?, లేదా? అన్న వివరాలను సేకరిస్తున్నారు నాయకులు. ఏదేమైనా గన్నవరం నియోజకవర్గంలో ఎప్పుడూ లేని విధంగా వేలాది రూపాయలు డబ్బు పంపిణీ జరిగింది. పోలీస్ స్టేషన్ల వారీగా కూడా ప్యాకేజీలు అందినట్లు తెలుస్తోంది.

ఏదైనా గుర్తింపు కార్డు చూపి ఓటు వేయొచ్చు : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : సాధారణ ఎన్నికల పోలింగ్ రోజున ఓటర్లు తమ ఓటు వేసుకునేందుకు 13 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా చూపించి వారి ఓటును వేసుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డికే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఈనెల 13వ తేదీన ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల లోగా ఓటరు గుర్తింపు కార్డు గాని లేదా ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ పుస్తకం ,డ్రైవింగ్ లైసెన్సు, ఉపాధి హామీ జాబ్ కార్డు, పాన్ కార్డు, ఇండియన్ పాస్పోర్ట్ హెల్త్ ఇన్సూరెన్స్ కార్డు, స్మార్ట్ కార్డు, పెన్షన్ కార్డు, ఎంపీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీలకు జారీచేసిన అధికారిక గుర్తింపు కార్డులు, సామాజిక న్యాయం సాధికారత శాఖ వారిచే జారీచేసిన ప్రత్యేక దివ్యాంగుల గుర్తింపు కార్డులు, ఉద్యోగుల గుర్తింపు కార్డు లలో ఏదైనా ఒకటి చూపించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని కలెక్టర్ వివరించారు. ప్రజాస్వామ్య పండుగలో ఓటు హక్కు ఎంతో విలువైనదని ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటు హక్కు అవకాశం వినియోగించుకొని మన దేశానికి మన వంతు భాగస్వామ్యం అందించాలన్నారు.



కేంద్ర బలగాల కవాతు

ప్రజాశక్తి - గుడివాడ : కష్ణాజిల్లా గుడివాడ పట్టణంలో ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు గుడివాడ పట్టణ డిఎస్పి పి.శ్రీకాంత్ ఆధ్వర్యంలో గుడివాడ పట్టణ వన్ టౌన్, టూ టౌన్ సిఐల పర్యవేక్షణలో ట్రైనీ ఐపిఎస్, సాయుధ బలగాలతో కలిపి గుడివాడ పట్టణం ప్రధాన కూడళ్ళలో అర్ధరాత్రి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో పోలీసు శాఖ శాంతి భద్రతలపై దష్టి సారించింది. సార్వత్రిక ఎన్నికలు శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రకాల బందోబస్తును ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో రౌడీషీటర్లు, పాత నేరస్తులపై నిఘా పెట్టామని, ముఖ్యంగా గత ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని తెలిపారు. భద్రత ఏర్పాట్లను మరింత కట్టుదిట్టం చేశామన్నారు. అడుగడుగునా ప్రత్యేక బలగాలు గుడివాడ స్పెషల్ ఫోకస్గా ట్రైనీ ఐ.పి.ఎస్ లతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

52 సమస్యాత్మక పోలింగ్ బూత్లు గుర్తింపు

గుడివాడ నియోజకవర్గంలో 122 లొకేషన్లలో 230 పోలింగ్ బూత్లు ఉన్నాయి. వీటిలో 17 లొకేషన్స్కు సంబంధించి 52 పోలింగ్ బూత్లను సమస్యాత్మకంగా గుర్తించారు. అయితే గుడివాడ మున్సిపాలిటీ పరిధిలో బేతవోలు, కార్మికనగర్, హెూమియోపతి కళాశాల, గుడ్మెన్ పేట, కొతి బొమ్మ సెంటర్, పెద్దఎరుకపాడు లొకేషన్లను సమస్యాత్మకంగా గుర్తించారు. గుడివాడ రూరల్ మండలంలో మోటూరు, శేరీదింటకుర్రు, బొమ్ములూరు, చౌటపల్లి గ్రామాలను సమస్యా త్మకంగా గుర్తించారు. నందివాడ మండలంలో తమిరిశ, జనార్ధనపురం, పోలుకొండ గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించారు. గుడ్లవల్లేరు మండలంలో గుడ్లవల్లేరు, విన్నకోట, లంకాదొడ్డి, పెసరమిల్లి గ్రామాలను సమస్యాత్మకంగా గుర్తించారు. ఈ 17 సమస్యాత్మక గ్రామాలకు సంబంధించి 52 బూత్లు సమస్యాత్మకంగా ఉన్నాయి. ఈ పోలింగ్ బూత్ల వద్ద భారీ బందోబస్తును పోలీసు వారు ఏర్పాటు చేశారు.

కొండాలమ్మను దర్శించుకున్న యాత్రికులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో వేసేసి యున్న శ్రీ కొండలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆదివారం వివిధ ప్రాంతాల నుండి సుమారు 15 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని పాల పొంగళ్ళు సమర్పించి వారి వారి మొక్కుబళ్లను తీర్చుకున్నట్లు ఆలయ కార్యనిర్వ హణాధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు.

శంకర జయంతి వేడుకలు

ప్రజాశక్తి-గన్నవరం : ఆత్కూరు గ్రామంలో ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో ఆదివారం శంకర జయంతి సందర్భంగా శివునికి అభిషేకం జరిగింది. ఆది గురువు శంకరాచార్యులు వారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు విష్ణుమూర్తి, మరియు గోపరాజు సత్య పవన్, మామిళ్ళపల్లి సుబ్బారావు, యామర్తి వకుళ, స్వర్ణ చంద్రశేఖర్ ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి - గుడివాడ : స్టేడియం వాకర్స్ క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు తండ్రి స్వర్గీయ లోయ వెంకట్రామయ్య తతీయ వర్ధంతి, మాతదినోత్సవం సందర్భంగా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మందపాడు నైట్ షెల్టర్ వద్దులకు ఆదివారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మెరుగమాల శివరామకష్ణ, మాజీ ఇంటర్నేషనల్ వాకర్స్ ఉపాధ్యక్షుడు బొగ్గవరపు తిరుపతయ్య, డిప్యూటీ గవర్నర్ అర్జా ప్రసాద్, జెడ్.సి పొన్నూరు సత్యనారాయణలు, బొప్పన కుటుంబరావు, మున్నలూరి రామకష్ణ, మేక లక్ష్మణరావు, పినపాల చంద్రశేఖర్, కొమరోలు రామకష్ణ, చందన వేణు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్కు విఘాతం కలిగిస్తే చర్యలు : డిఎస్పి



మాట్లాడుతున్న డిఎస్పీ పి.శ్రీకాంత్

ప్రజాశక్తి-గుడివాడ : ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ కేంద్రాలలో విఘాతం కలిగించేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని అలాంటి వారిని వదిలే ప్రసక్తి లేదని గుడివాడ డిఎస్పీ పి.శ్రీకాంత్ హెచ్చరించారు. ఆదివారం గుడివాడ డిఎస్పీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజలందరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ సజావుగా జరడానికి సహకరిం చాలని రాజకీయ పార్టీల నాయకులకు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గుడివాడ నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నిర్వహించేలా అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని తెలిపారు. పోలింగ్కు విఘాతం కలిగించాలని ప్రయత్నించే అసాంఘిక శక్తులను ఉపేక్షించే ప్రసక్తి ఉండదని కఠిన తప్పవని హెచ్చరించారు. సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాల్లో కేంద్ర బలగాలను మోహరించామన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఇబ్బందులు తలెత్తకుండా రెండు నెలలు ముందుగానే కేంద్ర బలగాలు రావడంతో ప్రక్రియ అంతా సజావుగా సాగిందన్నారు. ప్రజలందరూ తమ ఓటు హక్కుని స్వేచ్ఛగా వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంత వాతావరణం ఉండేటట్లు చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఎంత వారైనా తప్పనిసరిగా ఎన్నికలు నిబంధనలు పాటించాల్సిందేనని తెలిపారు. 24 వాహనాల్లో నియోజకవర్గం అంతా పోలీసులు పెట్రోలింగ్ చేస్తారని, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు పోలింగ్ సజావుగా జరపడానికి సహకరించాలని గుడివాడ డిఎస్పి శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు.

ఇవిఎంలపై సైకిల్ క్లబ్ అవగాహన ర్యాలీ



ఈవిఎంలపై సైకిల్ క్లబ్ అవగాహన ర్యాలీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - గుడివాడ : ఈవీఎంలపై ఓటర్లకు అవగాహన కల్పించి, ప్రతి ఓటు విలువైందని చాటి చెప్పేందుకు గుడివాడ సైకిల్ క్లబ్ 25 కిలోమీటర్ల ఓటర్లకు అవగాహన సైకిల్ ర్యాలీ నిర్వహించినట్లు క్లబ్ సభ్యులు డాక్టర్ మాగంటి శ్రీనివాస్ తెలియజేశారు. ఆదివారం గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం వద్ద ప్రారంభమైన సైకిల్ క్లబ్ అవగాహన ర్యాలీ విజయవాడ రోడ్డు మీదుగా దోసపాడు, జనార్ధనపురం మీదుగా గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంకు చేరుకుంది. ఈ సందర్భంగా డాక్టర్ మాగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటు అత్యంత విలువైందని క్లబ్ సభ్యుడు అన్నారు. అందుకే ఈవీఎంలలో ఓటు వేసేటప్పుడు తప్పనిసరిగా తమకు నచ్చిన అభ్యర్థి పేరు వరుసలోని నీలం రంగు బటన్ నొక్కగానే ఎరుపు రంగు బటన్ వెలిగి బీప్ శబ్దం వినిపిస్తుందన్నారు. అనంతరం వివిప్యాట్ లో మీరు ఓటు ఎవరికి వేశారో చూసుకోవచ్చని మాగంటి శ్రీనివాస్ తెలియజేశారు. ర్యాలీలో గుడివాడ పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ పొట్లూరి వంశీ, ఉండవల్లి సురేష్, అనురాధ, వెంకటరత్నం, యు ఆర్ ఎస్ శాస్త్రి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు..

చల్లపల్లి నారాయణరావుకు ఘన నివాళి

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి జమిందార్ మిగుల భూముల పోరాటంలో అసువులు బాపిన అమరజీవి, సమరశీల పోరాట యోధుడు చల్లపల్లి నారాయణరావు అని మండల పార్టీ కార్యదర్శి యద్దనపూడి మధు అన్నారు. స్థానిక శ్రామిక గుంటూరు బాపనయ్య భవనంలో ఆదివారం చల్లపల్లి నారాయణరావు 74 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు భావాల వైపు మెలిగారని అన్నారు. విద్యార్థి దశలో ఉండగా ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారని, దీంతో అరెస్టు అయ్యి జైలుకు కూడా వెళ్లారన్నారు. దివి తాలూకాలో కూలి సంఘాన్ని స్థాపించి కూలి సామాజిక న్యాయం, భూముల రక్షణ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన అమరజీవి అన్నారు. ఆయన స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలన్నారు. తొలుతగా ఆయన చిత్రపటానికి సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు లంకపల్లి సత్యం పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బళ్ల వెంకటేశ్వరరావు, గోళ్ళ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



చల్లపల్లి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
సోమవారం
13 మే 2024

పోలింగ్ మెటీరియల్ అందజేత



ప్రజాశక్తి-విజయవాడ : మే 13, 2024న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా, ఆదివారం ఉదయం (ఈ నెల 12) ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో సెంట్రల్ నియోజకవర్గం రిటర్నింగ్ ఆఫీసర్ , విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర పర్యవేక్షణలో జరుగుతున్న సెంట్రల్ నియోజకవర్గం పోలింగ్ సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు మంజు రాజుపాల్ పరిశీలించారు. పోలింగ్ మెటీరియల్‌నుసంబంధిత ఎన్నికల అధికా రులు, పోలింగ్ స్టేషన్లో పనిచేసే ఎన్నికల సిబ్బందికి అందించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ప్రక్రియను సజావుగా జరుగుతుందా లేదా అని సాధారణ ఎన్నికల పరిశీలకురాలు మంజు రాజుపాల్ పరిశీలించారు.



పోలింగ్ సిబ్బంది తరలింపుకు 243 ఆర్‌టిసి సర్వీసులు

ప్రజాశక్తి-విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లాలో పోలింగ్ సిబ్బంది, ఈవియంల రవాణా కోసం 243 ఆర్టీసి సర్వీసులను ఎపిఎస్‌ఆర్‌టిసి కేటాయించింది. ఈ మేరకు ఎన్‌టిఆర్ జిల్లా ప్రజా రవాణా అధికారి యంవై దానం ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ...పోలింగ్ సిబ్బందితో పాటు ఈవియంల రవాణా కోసం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 243 ఆర్టీసి బస్సులను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ రోజున (సోమవారం) తమ ఓటు హక్కును వినియోగిం చుకునేందుకు హైదరాబాద్ నుంచి ఎన్‌టిఆర్ జిల్లాకు వస్తున్న జనం కోసం 20 ప్రత్యేక సర్వీసులను ఏర్పాటు చేశామన్నారు. అలాగే విజయ వాడ నుంచి రాజమండ్రి వైపు ప్రయాణికులను తరలించడానికి ఆదివారం మధ్యాహ్నం నాటికే 20 అదనపు సర్వీసులను నడిపామన్నారు. ఎన్నికల తరువాత తిరుగు ప్రయాణం కోసం జిల్లా ప్రయాణికుల సదుపాయం కోసం ఈ నెల 13వ తేదీన 100 సర్వీసులు, అలాగే 14వ తేదీన 100 ప్రత్యేక సర్వీసులను ఏర్పాటు చేశామన్నారు. ప్రజల రద్దీ మేరకు సర్వీసులను పెంచడం జరుగుతుందన్నారు.

కవి గళం

ఓటు హక్కు

ఓటు నీకు హక్కురా
వదులు కుంటె తప్పురా
వరుస నిలిచి ఓటు వేసి అభిమతమును చూపరా

పదునెనిమిది రాగానే పరిణితి మతికుండునని
రాజ్యాంగము ఇచ్చినది ప్రతిమనిషికి ఓటు హక్కు
ప్రజాస్వామ్య మనగడకై
తెలివి కలిగి తెగువ చూపి
నీతిమంతులైన మంచి నేతలను ఎన్నుకొని
భరత జాతి స్ఫూర్తిని, జగతినెల్ల చాటరా

పాశమొద్దు, లోభమొద్దు
ప్రలోభాల ఆశ వద్దు
బంధుప్రీతి చూపొద్దు, బంధనాల చిక్కవద్దు
ఆత్మసాక్షిగా నీవు ఓటు వేసి నిలవరా
శిరసెత్తుకు సాగరా

ఓటు హక్కు వినియోగమె
నీకు ఇచ్చిన ఆయుధం
సమయోచిత స్ఫూర్తితో
సచ్ఛీలురనెంచుకుని
దేశమాత గౌరవమును
ఇనుమడింపజేయరా

- పమిడిపాటి పట్టాభిరామారావు



గన్న'వరం' ఎవరికో..?

• వైసిపి, టిడిపి, సిపిఎం మధ్య పోరు




యార్లగడ్డ వెంకట్రావు



వల్లభనేని వంశీ



కళ్లం వెంకటేశ్వరరావు



ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి : దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య ప్రాతినిధ్యం వహించిన గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గంలో రాజకీయాలు ఆసక్తికరంగా ఉన్నాయి. ఈ నియోజకవర్గంలో మొత్తం 12 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు. ప్రధానంగా వైసిపి అభ్యర్థిగా వల్లభనేని వంశీమోహన్, బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి అభ్యర్థిగా యార్లగడ్డ వెంకట్రావు, కాంగ్రెస్, సిపిఐ, ఇండియా వేదిక పార్టీలు బలపరిచిన సిపిఎం అభ్యర్థిగా కళ్లం వెంకటేశ్వరరావుల మధ్య పోటీ నెలకొంది. అభ్యర్థులు ముగ్గురూ తమ ప్రచారాన్ని శనివారమే ముగించారు.

గత ఎన్నికల్లో రెండోసారి టిడిపి అభ్యర్థిగా స్వల్ప ఓట్ల ఆధిక్యతతో వల్లభనేని వంశీ గెలుపొందారు. అయితే అనంతరం కొద్ది నెలలకే ఆయన వైసిపిలో చేరారు. అలాగే గత ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా రంగంలోకి దిగి వంశీ చేతిలో ఓటమిపాలైన యార్లగడ్డ వెంకట్రావు ఈసారి టిడిపి అభ్యర్థిగా బరిలో ఉన్నారు. తనకు టికెట్ దక్కే పరిస్థితి లేదని తెలుసుకున్న యార్లగడ్డ.... టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సమయాన టిడిపిలో చేరారు. దీంతో గత ఎన్నికల్లో ప్రత్యర్థులుగా ఉన్న వంశీ, యార్లగడ్డ ఈసారీ పార్టీల కండువాలు మార్చుకొని మళ్లీ బరిలో నిలిచారు.

ఆరు వేల కోట్ల అక్రమ మైనింగ్

ఈ నియోజకవర్గం మైనింగ్‌కు పెట్టింది పేరు. కొండలు, రబ్బీసు గుట్టలు అధికంగా ఉన్నాయి. వందలాది ఎకరాల్లో బ్రహ్మయ్యలింగం చెరువు విస్తరించి ఉంది. సుదీర్ఘ ప్రాంతంలో పోలవరం కాల్వ గట్లు ఉన్నాయి. రెండు ప్రభుత్వాలు మారినా పదేళ్లలో అక్రమ మైనింగ్ మాత్రం ఆగలేదు. కొండలు, మట్టి గుట్టలు కరిగిపోయాయి. నెలకు రూ.50 కోట్ల చొప్పున దశాబ్దకాలంలో రూ.6 వేల కోట్ల అక్రమ మైనింగ్ జరిగిందనే ఆరోపణలున్నాయి.

వైసిపి, టిడిపి డబ్బు పంపకాలు ?

వైసిపి, టిడిపి నేతలు కులాల వారీగా గుర్తింపు పొందిన నాయకులకు ప్యాకేజీలు ఇచ్చినట్లు సమాచారం. పార్టీల్లో చేరిక పేరుతో డబ్బు వెదజల్లారు. ప్రధానంగా ఓటర్లను ప్రభావితం చేయగలిగే వ్యక్తులను గుర్తించి.. వారికి ప్యాకేజీ పంపిణీ పూర్తి చేసినట్లు ప్రచారం జరుగుతోంది. శనివారం వరకు తమ పార్టీకి అనుకూలంగా ప్రచారం చేయాలని, చుట్టుపక్కల ఉన్న ఓటర్లను తమతమ పార్టీలకు ఓటు వేసేలా ప్రభావితం చేయాలని కోరుతూ నియోజకవర్గంలో ద్వితీయ శ్రేణి నాయకులకు రూ.20 వేల నుండి రూ.30 వేల వరకు పంపిణీ చేసినట్లు తెలుస్తోంది. ఈ రెండు పార్టీల వద్ద డబ్బులు తీసుకుని వ్యవహారాలు నడుపుతున్న కొందరు నేతల పరిస్థితి మూడు పువ్వులు ఆరు కాయలు అన్నట్లుగా ఉంది.

ప్రచారం, మీటింగుల పేరుతో వేలకు వేలు చేతులు మారినట్లు తెలిసింది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించక ముందే సేవా కార్యక్రమాల పేరుతో వైసిపి, టిడిపి అభ్యర్థులు భారీగా ఖర్చు చేసినట్లు తెలిసింది. నోటిఫికేషన్ తర్వాత ఓటర్లకు గాలం వేసేందుకు సామ, ధాన, దండోపాయాలను ప్రయోగించారు. ఒక్కో పోస్టల్ బ్యాలెట్‌కు వైసిపి, టిడిపిలు రూ.2,500 చొప్పున పంపిణీ చేశాయనే ఆరోపణలున్నాయి. వైసిపి, టిడిపి అభ్యర్థులు ప్రధానంగా డబ్బు రాజకీయాలనే నమ్ముకున్నారు. ఓటర్లను ప్రలోభపెట్టడానికి మామిడి తోటల్లో పెద్దఎత్తున డంప్ చేసిన గోవా మద్యాన్ని కూడా ఇటీవల కాలంలో పోలీసులు స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. ఇక సిపిఎం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు నీతివంతమైన రాజకీయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వారిని చైతన్యపరిచారు. ఆలోచించి ఓటు వేయాలనే విజ్ఞప్తిచేస్తూ ప్రచారం సాగించారు. ఇండియా వేదిక నేతలను సమన్వయం చేసుకుంటూ రోడ్ షోలు, ఇంటింటి ప్రచారాలు, సమావేశాల ద్వారా ప్రచారాన్ని ఉధృతంగా చేసి ప్రజల్లోకి వెళ్లారు. మరి నేడు జరిగే పోలింగ్‌లో ఓటర్లు ఎవరికి పట్టంకడతారో వేచిచూడాల్సిందే.

ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

• కృష్ణాజిల్లా కలెక్టర్ డికె బాలాజీ



మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ, ఎస్‌పి నయీం అజ్మీ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : సాధారణ ఎన్నికలకు సంబంధించి సోమవారం కృష్ణాజిల్లాలో నిర్వహించే పోలింగ్కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. ఆదివారం కలెక్టర్ జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మితో కలిసి ఎన్నికల మీడియా సెంటర్ నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించి, జిల్లాలో పోలింగ్ ఏర్పాట్లు కలెక్టర్, ఎస్పీ వివరించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్లు 7,46,071 మంది పురుషులు, 7,93,332 మంది స్త్రీలు, 57 మంది థర్డ్ జెండర్ ఓటర్లు, మొత్తం 15,39,460 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. పెనమలూరు నియోజకవర్గంలో అత్యధికంగా 2,94,928 మంది ఓటర్లు, పెడన నియోజకవర్గంలో అత్యల్పంగా 1,67,564 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఈనెల 13వ తేదీ సోమవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. సాయంత్రం 6 గంటలకు క్యూలో ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చు అన్నారు. జిల్లాలో మొత్తం 1768 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. 364 క్లిష్టమైన పోలింగ్ కేంద్రాలుగా గుర్తించినట్లు, వీటితోపాటు మొత్తం 1256 కేంద్రాల్లో వెబ్ క్యాస్ట్ ఏర్పాటు చేసి, మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు, ఎప్పటికప్పుడు పోలింగ్ ప్రక్రియ పర్యవేక్షిస్తామన్నారు. జిల్లాలో పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బందిని తరలించుటకు 473 వాహనాలను జిపిఎస్ ట్రాకింగ్ సిస్టంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 12,448 మంది పోలింగ్ సిబ్బంది, 412 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించామన్నారు. ఆయా నియోజక వర్గాల హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి పోలింగ్ మెటీరియల్ తీసుకొని పోలింగ్ సిబ్బంది ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారన్నారు. పెడన మచిలీపట్నం అవనిగడ్డ పామర్రు అసెంబ్లీ నియోజకవర్గాలకు కృష్ణ విశ్వవిద్యాలయంలో రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, అదేవిధంగా గన్నవరం నియోజకవర్గానికి గన్నవరంలో జడ్పీ బాయ్స్ హై స్కూల్, గుడివాడ నియోజకవర్గానికి గుడివాడలో మార్కెట్ యార్డ్, పెనమలూరు నియోజకవర్గానికి గంగూరులో ధనేకుల ఇంజనీరింగ్ కళాశాలలలో రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ విధులు కేటాయించిన ఉద్యోగులకు జిల్లాలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ల ద్వారా 15,659 మంది ఉద్యోగులు, హోమ్ ఓటింగ్ ద్వారా 1,725 మంది, జిల్లాలో పనిచేస్తూ ఇతర జిల్లాల్లో ఓటు హక్కు కలిగి ఉన్నవారు 3,755 మంది మొత్తం 21,139 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. పోలింగ్ సజావుగా జరిగేందుకు 43 ఫ్లయింగ్ స్క్వాడ్ లు 51 ఎస్ ఎస్ టి టీమ్ లు, 21 వి ఎస్ టి టీములు ఏర్పాటు చేశామన్నారు. ఫోటో ఓటరు గుర్తింపు కార్డు లేదా మరో 12 రకాలైన గుర్తింపు కార్డులు ఆధార్ కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డు, ఫోటోతో కూడిన బ్యాంక్ పాస్ బుక్, కార్మిక శాఖ జారీ చేసిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఎన్.పి.ఆర్ కింద ఆర్జిఐ చే జారీ చేయబడిన స్మార్ట్ కార్డు, పాస్ పోర్ట్, ఫోటోతో కూడిన పించను పత్రం, కేంద్ర/ రాష్ట్ర/ పబ్లిక్ సెక్టర్/ పబ్లిక్ లిమిటెడ్ కంపెనీల ఉద్యోగస్తుల ఫోటో ఐడి కార్డులు, ఎంపీ /ఎమ్మెల్యే/ ఎమ్మెల్సీ ల అధికారిక గుర్తింపు కార్డులు, సామాజిక న్యాయ సాధికారత శాఖ వారిచే జారి చేయబడిన ప్రత్యేక వికలాంగుల గుర్తింపు కార్డులు వీటిలో ఏదైనా చూపి తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరు పాల్గొని తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

కవి గళం

కొత్తగా ఆలోచిద్దాం

ఇవాళ్టి నుంచి కొత్తగా ఆలోచిద్దాం
ఎన్నికల వైపు చూద్దాం
నిన్నటికి స్వస్తి చెప్పి
రేపటికి స్వాగతమిస్తూ
దేశ భవితను నిర్మిద్దాం

పక్షపాతం పాతిపెడదాం
సేవాభావానికి పట్టం కడదాం
అర్హుల్నే అందలమెక్కిద్దాం
ఓటు శక్తిని నిరూపిద్దాం
ప్రజాస్వామ్య సౌధాన్ని బలంగా నిర్మిద్దాం

వాగ్దానాలు పాతవే కావచ్చు
ఆత్మస్తుతులూ పరనిందలూ
శ్రుతిమించి రాగాన పడవచ్చు
ప్రలోభాలు మితమీరనూవచ్చు
ప్రచారార్భాటాలు ధ్వనికాలుష్యానికి
దారితీయనూ వచ్చు

ఎలాంటి వత్తిళ్లకూ
లొంగక పోవడంలోనే ఉంది
ఓటరు విజ్ఞత.
పొంగక పోవడంలోనే ఉంది
ప్రజాస్వామ్య పటిష్ఠత

దేశ రాజకీయ ముఖచిత్రంపైన
సరికొత్త దృశ్యాల్ని ఆవిష్కరిద్దాం
క్షణం తతర్యావిక్షణం ఎప్పుడూ కొత్తదే
పాత గీతల్ని మార్చి కొత్త రాతలు రాద్దాం.

- ఎం.అంజయ్య

పోలింగ్ పర్యవేక్షణకు ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్



అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. ఆదివారం కలెక్టరేట్లో వెబ్ క్యాస్ట్ కంట్రోల్ రూమ్ ఏర్పాట్లు పరిశీలించిన అనంతరం కలెక్టర్ కంట్రోల్ రూమ్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1768 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, అందులో 364 పోలింగ్ కేంద్రాలు క్రిటికల్ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్ట్ ఏర్పాటు చేస్తున్నట్లు, పోలింగ్ తీరు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు, ఇందుకోసం కలెక్టరేట్లో వెబ్ క్యాస్ట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్ కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాల్లో ఏర్పాటు చేసిన కమ్యూనికేషన్ కంట్రోల్ రూమ్, కలెక్టరేట్ ఆవరణలో డీఈవో కార్యాలయం మీటింగ్ హాల్లో ఏర్పాటుచేసిన ఫిర్యాదుల పరిష్కార విభాగాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పోలింగ్ ప్రక్రియ పర్యవేక్షిస్తూ పోలింగ్ శాతాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు తెలియచేసేందుకు కమ్యూనికేషన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ నందు మీడియా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. అనుకోని సంఘటన జరిగినప్పుడు, మీడియాలో వచ్చిన సంఘటనలకు వెంటనే స్పందించి పరిష్కార చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పోలింగ్ సందర్భంగా ఈరోజు, రేపు ఎన్నికల ఫిర్యాదుల పరిష్కార విభాగం అప్రమత్తంగా ఉండాలని, ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేలా ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి టీములను అప్రమత్తం చేయాలన్నారు. మద్యం, ప్రలోభాలు పంపిణీ అరికట్టాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కె. చంద్రశేఖరరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు .

నేడే పోలింగ్

నేడు జరిగే పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. పోలింగ్ సిబ్బందికి కేటాయించిన బూత్‌లకు ఆదివారం సాయంత్రమే చేరుకున్నారు. వీరికి ఉన్నతాధికారులు పోలింగ్ సామాగ్రిని పంపిణీ చేశారు. వారికి కేటాయించిన బస్సుల్లో సిబ్బంది పోలింగ్ నిర్వహించడానికి తరలివెళ్లారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి చర్యలు తీసుకున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.





పోలింగ్ సామాగ్రిని అందిస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు



పోలింగ్ సామాగ్రితో తరలివెళ్తున్న సిబ్బంది



పోలింగ్ బూత్‌లకు సామాగ్రితో తరలివెళ్తున్న సిబ్బంది



పోలింగ్‌కు సామాగ్రితో తరలివెళ్తున్న సిబ్బంది



పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లిన సిబ్బంది



ఈవిఎంలను పరిశీలిస్తున్న అధికారులు



చంటిబిడ్డలతో పోలింగ్ విధులకు విచ్చేసిన సిబ్బంది



సిబ్బందికి విధులు కేటాయిస్తున్న ఆర్డీవో మాధవి

236 బూత్‌లలో ఎన్నికలు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు నియోజకవర్గంలో 236 పోలింగ్ బూత్‌లలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు రిటర్నింగ్ అధికారి మాధవి తెలిపారు. మొత్తం 23 సెక్టార్లుగా విభజించి 42 రూట్లుగా ఏర్పాటుచేసి ఇవిఎం మిషన్లను ఆమె ఆదివారం తిరువూరులోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ సిబ్బందికి అందజేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, మరుగుదొడ్లు, ఎండ నుంచి రక్షణ కల్పించేందుకు టెంట్లు, బారికేడ్లు ఏర్పాటు చేశామన్నారు. మొబైల్ ఫోన్లు పోలింగ్ స్టేషన్లలోకి అనుమతించబడువన్నారు. సాంకేతిక సమస్యలు తలెత్తితే, సత్వర పరిష్కారం కోసం నిపుణులతో పాటు, బెల్ ఇంజనీర్లను అందుబాటులో ఉంచామన్నారు. ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇద్దరు ఎసిపిలు, ముగ్గురు సిఐలు, 20 మంది ఎస్ఐలు, 400 మంది సిబ్బంది, ఒక పారా మిలటరీ కంపెనీతో బందోబస్తు ఏర్పాటు చేశామని సిఐ అబ్దుల్ నబీ వెల్లడించారు.

కంచికచర్ల మాజీ సర్పంచ్ గద్దె మృతి



ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మాజీ సర్పంచ్, ముక్త్యాల కోటిలింగాల హరి హర మహా క్షేత్రం, కంచికచర్ల శ్రీ శివ సాయి క్షేత్రం వ్యవస్థాపకులు గద్దె ప్రసాద్ (62) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతిచెందారు. ప్రసాద్‌కు భార్య ఇరువురు కుమార్తెలున్నారు. కంచికచర్ల సొసైటీ అధ్యక్షుడిగా, గ్రామ సర్పంచిగా సేవలందించిన ప్రసాద్ ఈ ప్రాంతంలో మంచి పేరు తెచ్చుకున్నారు. కంచికచర్ల, నందిగామ, జగ్గయ్యపేట పరిసర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో విశేష అనుభవం గడించి, ఎందరికో జీవనోపాధి కల్పించారు. జగ్గయ్యపేటలో పిఐటిఏస్ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటులో క్రియాశీల భూమిక పోషించారు. ఎన్నో దేవాలయాలకు భూరి విరాళాలు అందజేశారు. అన్నదానాలు చేశారు. ప్రసాద్ మాతమూర్తి గద్దె సరస్వతి కూడా కంచికచర్ల గ్రామ సర్పంచిగా పనిచేసి గ్రామ అభివృద్ధికి ఎనలేని సేవలందించారు. మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు మల్లెల పుల్లయ్య బాబు, మాజీ జెడ్పిటిసి, మండల టిడిపి అధ్యక్షులు కోగంటి బాబు, మాజీ వైస్ ఎంపిపి, అల్లడి కోటేశ్వరరావు తదితరులు గద్దె ప్రసాద్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రోడ్డు ప్రమాదంలో మహిళల అక్కడికక్కడే మృతిచెందిన ఘటన ఆదివారం మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... పెనుగంచిప్రోలు నుండి ఒక మహిళ తెలంగాణ రాష్ట్రం ఎర్రవరానికి ఆటోలో వెళ్తుంది. మండలంలోని అనుమంచిపల్లి గ్రామం వద్ద జాతీయ రహదారి మీద వెనుక నుండి బోర్ వెల్ లారీ ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలోని మహిళ మృతి చెందింది. ఆటోలో ఉన్న మరో నలుగురు మహిళలకు స్వల్పగాయాలయ్యాయి.



ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలి

జెసి సంపత్ కుమార్



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ రిటర్నింగ్ అధికారి సంపత్ కుమార్



పోలింగ్ కేంద్రానికి సంబంధించి సామగ్రియం తీసుకెళ్లేందుకు మైలవరం లక్రేట్ అఫిమిటి క్రీడా ప్రాంగణంలో సిబ్బంది

ప్రజాశక్తి మైలవరం : ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని జాయింట్ కలెక్టర్, మైలవరం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సంపత్ కుమార్ అన్నారు. స్థానిక లక్కిరెడ్డి అనిమిరెడ్డి క్రీడా ప్రాంగణంలో సోమవారం జరిగే ఎన్నికలకు సంబంధించిన సిబ్బందికి ఆదివారం పలు సూచనలు సలహాలు ఇచ్చి మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. మైలవరం నియోజకవర్గంలో గతంలో 82 శాతం పోలింగ్ నమోదవగా ప్రస్తుతం 90శాతం పెరిగేలా లక్ష్యంగా ఏర్పాట్లు చేశామన్నారు. నియోజకవర్గంలో 296 పోలింగ్ కేంద్రాలుండగా ఒక్కొక్క కేంద్రంలో పీవోస్ 1, ఏపీవోస్ 1, ఓపిలు నలుగురు ఉంటారన్నారు,. 41 లొకేషన్స్‌లో 124 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని అన్నారు. అలాంటి చోట సీఆర్పీఎఫ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్, వెబ్ కాస్టింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఏమి జరిగినా వెంటనే సమాచారం పై అధికారులకు అందుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 2,200 పోలింగ్ కేంద్రాలల్లో 13 వేల మంది సిబ్బంది, 700 మంది మైక్రో అబ్జర్వర్, 400 మంది వీడియో గ్రాఫర్స్‌ను వినియోగిస్తున్నామన్నారు. ఎండల నుండి రక్షణ పొందేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశామన్నారు.

శ్రీవాహిని కళాశాల అధ్యాపకునికి డాక్టరేట్



డాక్టరేట్ వచ్చిన అధ్యాపకుడు తేజస్విని అభినందిస్తున్న ప్రిన్సిపల్, తదితరులు

ప్రజాశక్తి - తిరువూరు

తిరువూరు శ్రీవాహిని కళాశాల ఎలక్ట్రికల్ అధ్యాపకునికి డాక్టరేట్ లభించింది. కళాశాలలో గత పది సంవత్సరాలుగా సహ ఆచార్యుడిగా ఈఈఈ డిపార్ట్మెంట్‌లో పనిచేస్తున్న జి.తేజస్వి చేసిన పరిశోధనా వ్యాసం పర్ఫామెన్స్ ఎనాలసిస్ ఆఫ్ ఎంపీపీ టెక్నిక్స్ ఫర్ హైబ్రిడ్ రెన్యువవాబుల్ ఎనర్జీ సిస్టమ్స్‌ను డాక్టర్ రమేష్ కుమార్, డాక్టర్ రవి కుమార్ పర్యవేక్షణలో సమర్పించారు. దీంతో తమిళనాడులోని ప్రభుత్వ అన్నమలై విశ్వవిద్యాలయం తేజస్వికి పిహెచ్.డి ప్రదానం చేసిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రంగా నాగేంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు చైర్మన్ పి.వెంకటేశ్వరరావు, సెక్రటరీ సుబ్రహ్మణ్యం, కరెస్పాండెంట్ నాగేశ్వరావు, ట్రెజర్ ఎం. కిషోర్ బాబు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటరెడ్డి,డిప్లొమా ప్రిన్సిపాల్ సిహెచ్.పవన్ కుమార్, వివిధ విభాగాధిపతులు, సిబ్బంది తేజస్వి ఆదివారం ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

పోలింగ్‌కు సర్వం సన్నద్ధం

2168 మంది పోలింగ్ సిబ్బంది - 600 మంది పోలీసు బలగాలతో భద్రత



ప్రజాశక్తి - అవనిగడ్డ

అవనిగడ్డ 76 అసెంబ్లీ నియోజక వర్గానికి సోమవారం జరగనున్న పోలింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి బాలసుబ్రమణ్యం తెలిపారు. ఆదివారం అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఎన్నికల సామాగ్రి పంపిణీ చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులకు వివరాలు వెల్లడిస్తూ మొత్తం 267 పోలింగ్ కేంద్రాలున్నాయని అందులో 1602 పోలింగ్ సిబ్బంది తో పాటు మరో 200 మంది సిబ్బందిని రిజర్వ్‌లో ఉంచినట్లు చెప్పారు 30 మంది సెక్షన్ ఆఫీసర్లు 30 మంది రూట్ ఆఫీసర్లు 49 మంది మైక్రో అబ్జర్వర్లు 2001 మంది పోలింగ్ సిబ్బంది విఎల్ఓ రెవిన్యూ 1200 మంది విధుల్లో ఉంటారని చెప్పారు వీరితోపాటు బెల్ కంపెనీకి చెందిన ముగ్గురు ఇంజనీర్లు ప్రతి రెండు మండలాలకు ఒకరు చొప్పున అందుబాటులో ఉంటారని తెలిపారు. శిక్షణ పొందిన ఆరుగురు ఏఎల్ఎంపిలు మండలానికి ఒకరు చొప్పున అందుబాటులో ఉంటారని వీరంతా సమన్వయంతో విధులు నిర్వహిస్తారని చెప్పారు.

750 మంది పోలీస్ సిబ్బందితో ప్రత్యేక నిఘ

అవనిగడ్డ నియోజకవర్గంలో సోమవారం జరగనున్న పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు 750 మంది సిబ్బందితో నిఘా ఏర్పాటు చేసినట్లు అవనిగడ్డ డిఎస్పి పి.మురళీధర్ చెప్పారు. నియోజకవర్గంలో ఇరువురు డిఎస్పీలు అవనిగడ్డకు మురళీధర్ చల్లపల్లి సర్కిల్ కి నర్సింగ్ అప్ప ఆరుగురు సిఐలు 15 మంది ఎస్సైలు ఒక కంపెనీ సిఐఎస్ఎఫ్ ఒక కంపెనీ ఏఆర్ పోలీసులు ప్రతి రూటుకు ఎస్సై లేదా ఎఎస్ఐ హెడ్ కానిస్టేబుల్ తో మొబైల్ రూట్ ఫ్లేయింగ్ స్కాడ్స్ ఏర్పాటుతోపాటు 22 అతి సమస్య ఆత్మక ప్రాంతాలుగాను 49 సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించినట్లు తెలిపారు. ఆ ప్రాంతాలలో కేంద్ర బలగాలను నియమించినట్లు చెప్పారు. ఎదురు మొండి దీవులలో ఆరు పోలింగ్ కేంద్రాలు ఉండగా ఆ ప్రాంతాలకు పోలింగ్ సిబ్బందిని సామాగ్రిని పంపేందుకు ఒక ఫంట్ రెండు బోట్లను ఏర్పాటు చేయడంతో పాటు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు డి.ఎస్.పి చెప్పారు.

ఎన్నికలకు సిద్ధం

ప్రజాశక్తి - గుడ్లవల్లేరు

ఈనెల 13వ తేదీన జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గుడివాడ నియోజకవర్గం గుడ్లవల్లేరు మండలంలో అధిక ఓటర్లు ఓటును వినియోగించు కునేందుకు సిద్ధమవుతున్నారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి ఓటర్లు ఆయా గ్రామాలకు ఆదివారమే చేరుకున్నారు. గత ఎన్నికల కంటే కూడా ఈ సంవత్సరం జరిగే ఎన్నికలకు ఓట్లు వేసేందుకు ఓటర్లు ఉత్సాహం చూపిస్తున్నట్లు తెలుస్తుంది.

ఓటర్లు సిద్ధం

ప్రజాశక్తి - అవనిగడ్డ :

అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గంలో సోమవారం జరగనున్న పోలింగ్లో పోటీలో ఉన్న 12 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని నియోజకవర్గంలోని 2లక్షల 12 వేల 331 మంది ఓటర్లు తేల్చనున్నారు. నియోజకవర్గంలో ప్రధాన పార్టీకి చెందిన అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ తరపున అందే శ్రీరామ్ మూర్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున సింహాద్రి రమేష్ బాబు జనసేన పార్టీ తరపున మండలి బుద్ధ ప్రసాద్ బహుజన సమాజ్ పార్టీ తరపున గుంటూరు నాగేశ్వరరావు జై భీమ్ భారత్ పార్టీ తరపున సముద్రాల అంబేద్కర్ పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున ముంగర వెంకట నాంచారయ్య నవరంగ కాంగ్రెస్ పార్టీ తరపున బోయిన బుద్ధ ప్రసాద్ జాతీయ జనసేన పార్టీ తరపున వెంట్రప్రగడ ఆనంద కుమార్ ఇండిపెండెంట్‌లుగా తానంకి చంటి నాదెండ్ల గిరిధర్ నాయుడు, నీలా మనోహర్ బాబు, మతి పుష్ప కుమార్ పోటీ చేస్తున్నారు వీరంతా తమ శక్తి మేరకు ప్రచారం నిర్వహించారు వీరి భవిష్యత్తును నిర్ణయించేది చట్టసభలకు ఎవరిని పంపాలనేది తేల్చి వారికి ఓట్లు వేసి పంపే దానికి ఓటర్లు కూడా సిద్ధంగానే ఉన్నారు. మొత్తం 2లక్షల 1231 ఓట్లలో పురుషులు 104568, మహిళలు107745, ట్రాన్స్ జెండర్ ఓట్లు 18 ఉన్నాయి. వీరంతా తమను పాలించే అధికారం సోమవారం తమ ఓట్ల వేసి ఎన్ను కోనున్నారు



పోలింగ్ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - గుడివాడ :

గుడివాడ అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు ఎన్నికల సామాగ్రిని ఎన్నికల అధికారి ఆర్డీవో పద్మావతి పంపిణీ చేశారు. సాధారణ ఎన్నికల సందర్భంగా ఆదివారం స్థానిక మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఆయా రూట్లవారీగా కౌంటర్లు ఏర్పాట చేశారు. అనంతరం ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేశారు. అనంతరం గుడివాడ నియోజకవర్గ పరిధిలో తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు ఈవిఎంలు, పోలింగ్ మెటీరియల్‌తో ఉద్యోగులు, సిబ్బంది బయలుదేరారు.

దుర్గమ్మను దర్శించుకున్న సుజనా

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గ కూటమి అభ్యర్థి సుజనా చౌదరి ఆదివారం ఇంద్రకీలాద్రిపై కనకదుర్గను, అనంతరం విచిపేటలోని సీఎస్ఐ సెయింట్ జోన్స్ చర్చ్ ను సుజనా సందర్శించారు. అనంతరం పంజా సెంటర్లోని లోటే చోటే మస్తాన్ వలీ దర్గాను సందర్శించారు.

ఇంద్రకీలాద్రిపై అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు



ప్రజాశక్తి - వన్‌టౌన్ : ధర్మపదంలో భాగంగా ఇంద్రకీలాద్రిపై ఆదివారం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్యుల వారి జయంతి సందర్భంగా శ్రీ నటరాజ నత్యాలయం, విజయవాడకు చెందిన నాట్యాచార్యులు రాయన శ్రీనివాసరావు వారి శిష్య బందం చేసిన ఆంధ్రనాట్య ప్రదర్శన, చిన్నారులచే జగద్గురు ఆదిశంకరాచార్యుల వారి రూపాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అలరింపు, వినాయక కౌతం, దశావతారాలు, సంధ్యా సమయం, తిల్లానా మొదలైన అంశాలకు చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు అబ్బుర పరిచాయి. ఈకార్యక్రమంలో దుర్గగుడి కార్యనిర్వహణాధికారి కెఎస్ రామారావు పాల్గొని చిన్నారులను అభినందించారు.



హరిత పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ : ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రానికి వెళ్లి తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు పిలుపునిచ్చారు. విజయవాడ మధ్య నియోజకవర్గంలోని రైల్వే ఫంక్షన్ హాల్ హరిత పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ డిల్లీరావు ఆదివారం రాత్రి సందర్శించారు. పచ్చదనంతో నిండి హరిత శోభతో కళకళలాడుతున్న ఈ పోలింగ్ స్టేషన్ ఓటర్లకు సరికొత్త అనుభవాన్ని అందించనుంది. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా ఓటర్లను ప్రోత్సహించే లక్ష్యంతో ఏడు నియోజకవర్గాల పరిధిలోనూ ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పండగ రోజైన ఈ నెల 13వ తేదీ సోమవారం ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వైపు అడుగులు వేయాలని.. పోలింగ్ శాతాన్ని పెంచేందుకు చేపట్టిన వినూత్న కార్యక్రమాల్లో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ఒక హరిత, యువ, పింక్, విభిన్న ప్రతిభావంతుల పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. మిగిలిన పోలింగ్ స్టేషన్లతో పోల్చితే ఈ పోలింగ్ కేంద్రాలు వివిధ రకాల సౌకర్యాలతో ప్రత్యేకతను చాటుతాయని కలెక్టర్ తెలిపారు.

నేడు వేతనంతో కూడిన సెలవు

దుకాణాల, సంస్థల యజమానులకు కార్మిక శాఖ కమిషనర్ ఆదేశం

ప్రజాశక్తి-విజయవాడ : పోలింగ్ రోజున తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు దుకాణాల, సంస్థల యజమానులు కార్మికులకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని విజయవాడ కార్మికశాఖ కమిషనర్ ఎంవి శేషగిరిబాబు కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ...లోక్ సభ, శాసన సభ ఎన్నికలు జరుగుతున్నందున ఎన్నికల నిబంధనలకు లోబడి ఎన్‌టిఆర్ జిల్లాలోని దుకాణాల, సంస్థల యజమానులు వేతనంతో కూడిన సెలవును కార్మికులకు మంజూరు చేయాలని కోరారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. విజయవాడతో పాటు ఎన్‌టిఆర్ జిల్లాలోని ఏడు నియోజకవర్గాల పరిధిలో ఆయా సంస్థల్లో పని చేస్తున్న కార్మికులు వారి ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకునేందుకు అందరూ పోలింగ్‌లో పాల్గొనాలని కోరారు.

పోలింగ్‌కు తరలిన సిబ్బంది

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం నియోజకవర్గంలో సోమవారం పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఆదివారం 3వేల మంది సిబ్బంది గ్రామాలకు తరలి వెళ్లారు. బస్సుల్లో వారిని గ్రామాలకు తరలించారు. ఈవీఎం బాక్సు తీసుకొని పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు విజయవాడ రూరల్ మండలాలకు ఇక్కడ నుంచి సిబ్బందిని పంపించారు. పోలీసులు తరలి వెళ్లారు.



ఏర్పాట్లు పూర్తి

రిటర్నింగ్ అధికారి వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : మండలంలో సోమవారం జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వెంకటేశ్వరావు తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 2,05,364 మంది ఓటర్లు వున్నారని 99,463 మంది పురుషులు, 1,06,888 మంది మహిళా ఓటర్లు వున్నారని అన్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈ సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గం పరిధిలో 8,396 మంది ఓటర్లు పెరిగరని పేర్కొన్నారు. కొత్త ఓట్లు అదనంగా రావడంతో నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య కూడా పెరిగిందన్నారు. పెనుగంచిప్రోలు మండలంలో 41,815 మంది ఓటర్లు ఉన్నారని 20,192 మంది పురుషులు, 21,620 మంది మహిళా ఓటర్లు ఉన్నారని అన్నారు. మండలంలో అదనంగా 1,128 మంది కొత్త ఓటర్లు ఉన్నారని తెలిపారు. మండల పరిధిలో 47 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామని ఇప్పటికే పోలింగ్ సిబ్బంది పోలింగ్ సామగ్రితో పోలింగ్ బూత్‌లకు చేరుకుంటున్నారని అన్నారు. ఉదయం 7 గంటలు నుంచి పోలింగ్ ప్రారంభం అవుతుందని ఓటర్లు అందరూ సకాలంలో పోలింగ్ బూత్‌లకు చేరుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సాయంత్రం 6 గంటలు వరకు పోలింగ్ సాగుతోందని ఆరు గంటల వరకు వరుస క్రమంలో వున్న ప్రతి ఒక్కరికీ ఓటు హక్కును కల్పిస్తామని తెలిపారు. మండలంలో అత్యంత సమస్య యుక్తమైన గ్రామాల్లో పటిష్టమైన భద్రత చర్యలు ఏర్పాటు చేశామని, ఇప్పటికే పోలీస్ అధికారులు బందోబస్తు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎవరైనా పోలింగ్‌కు ఆటంకాలు సృష్టించినా, పోలింగ్ కేంద్రాల వద్ద కవ్వింపు చర్యలకు పాల్పడినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండలంలోని రాజకీయ నాయకులు, ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు అధికారులకు, పోలింగు సిబ్బందికి పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు.



జాగ్రత్తగా ఓటు వేయండి

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి: సోమవారం ఓటు వేయడానికి బయటకు వెళ్లేటప్పుడు ఎవరూ తమ మొబైల్‌ను తీసుకెళ్లకూడదు.

- పోలింగ్ బూత్‌లలో మొబైల్ ఫోన్‌లను తీసుకెళ్లడంపై కఠినమైన నిషేధం ఉంది. అక్కడికి వెళ్లి తిరిగి వచ్చే బదులు మీ మొబైల్‌ని మీ వెంట తీసుకెళ్లకండి.
- మీరు కుటుంబ సమేతంగా వెళుతున్నప్పటికీ, ఒకరు మొబైల్ ఫోన్‌ను చూసుకుంటూ బయట కూర్చోవలసి ఉంటుంది.
- ఓటు వేసేటప్పుడు దయచేసి స్లిప్ కనిపించే వరకు (7 సెకన్లు) బటన్‌ను నొక్కి ఉంచండి. ఒక బీప్ ధ్వనిస్తుంది.
- ఇవిఎం మెషీన్‌లోని బటన్‌ను నొక్కినప్పుడు, వివిపిఎటి స్లిప్ బయటకు వచ్చే వరకు బటన్ నుండి వేలిని తీసివేయకూడదని గుర్తుంచుకోండి.
- వివిపిఎటి స్లిప్‌తో మీ ఓటును నిర్ధారించారని నిర్ధారించుకోండి.


అన్నదానం చేస్తున్న దాతలు

అన్నదానం

ప్రజాశక్తి - భవానీపురం : పేదలకు కళ్ళే లలిత వీధిలో అన్నసమారాధన కార్యక్రమం ఆదివారం అజిత్‌సింగ్ నగర్‌లోని కళ్ళే లలిత ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కళ్ళే లలిత ట్రస్ట్ డైరెక్టర్లు కళ్ళే సీతా మహాలక్ష్మి పాల్గొని స్వర్గీయ కళ్ళే లలిత చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు కళ్ళే నాగేశ్వరరావు పాల్గొని పేదలకు అన్నసమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్ళే నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వర్గీయ కళ్ళే లలిత భౌతికంగా దూరమైన నాటి నుండి ప్రతి నెల 12వ తేదీన క్రమం తప్పకుండా గత 30 నెలలు నుండి పేదలకు సింగ్ నగర్ ప్రాంతంలోని కళ్ళే లలిత వీధి వద్ద అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటికే వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి వాటర్ కూలింగ్ ఫ్రిజ్ ఏర్పాటు చేశామని తెలిపారు. రానున్న రోజులలో కూడా కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు కొనసాగిస్తామని ట్రస్ట్ అధ్యక్షులు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు. ట్రస్ట్ డైరెక్టర్ కళ్ళే సీతా మహాలక్ష్మి మాట్లాడుతూ మదర్స్ డే సందర్భంగా స్వర్గీయ కళ్ళే లలిత జ్ఞాపకార్థం అన్న సమారాధన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముప్పూరి హరీష్, ఎమ్.జశ్విన్,జి. ధ్రువన్,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

వాణిజ్య వాహనాలపై అవగాహన

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : ఎస్.కె.ఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో ట్రక్ డ్రైవర్లకు, వాణిజ్య వాహనాల మెకానిక్ల కోసం ప్రత్యేకంగా ట్రక్ యాక్టివేషన్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎస్.కె.ఎఫ్. సంస్థ డైరెక్టర్ ఎ.దాసరి తెలిపారు. వాణిజ్య వాహనా లద్వారా మెకానిక్‌లకు అవగాహన కల్పిస్తున్నామని ఇందులో భాగంగా విజయవాడ నగరంతో పాటు పరిసర ప్రాంతాలలో ట్రక్ వాణిజ్య వాహనాల ద్వారా వివిధ ప్రాంతాలలో పర్యటిస్తు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా వాణిజ్యవాహనాలకు ఏవిధమైన మరమ్మతులు, వాటి పనితీరుపై నిపుణుల చేత అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మెకానిక్లు, డ్రైవర్లకు ఎప్పటికప్పుడు వాణిజ్య వాహనాలపై పూర్తిస్థాయి నైపుణ్యతను అందించేందుకు ఈ కార్యక్రమం ఉద్దేశించారని తెలిపారు. అంతకంటే ముఖ్యంగా మెకానిక్‌లో ఉండే నైపుణ్యతను ఎప్పటికప్పుడు పెంపొందించేందుకు కూడా ఉపయోగపడుతుందని తెలిపారు.

ఆదిశంకరాచార్యుల జయంతి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై ఆదివారం జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్యుల జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానంలో చిన్నరాజగోపురం దగ్గర శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారి మందిరం దగ్గరలో ఆలయ కార్యనిర్వాహనాధికారి కె.ఎస్ రామారావు సమక్షంలో ఆలయ వైదిక సిబ్బంది, ఆలయ వేద పండితులు, అర్చకులచే అభిషేకం నిర్వహించారు. చింతపల్లి ఆంజనేయ ఘనపాటి, పురాణ పండిట్ చింతలపాటి వెంకటేశ్వరశర్మ జగద్గురు శ్రీ ఆది శంకరాచార్యుల వైశిష్ట్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, వేద విద్యార్థులు, ఆలయ అధికారులు, సిబ్బంది, యాత్రికులు పాల్గొన్నారు.

ఆలయానికి విచ్చేసిన భారతీ మహాస్వామి

జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్యుల జయంతి సందర్భంగా గుంటూరులోని శ్రీ శంగేరి శ్రీ విరూపాక్ష శ్రీపీఠం, శ్రీ సదనం నుండి జగద్గురు శ్రీ శ్రీ శ్రీ గంభీరానంద భారతీ మహాస్వామి వారు ఆదివారం ఆలయానికి విచ్చేయగా ఆలయ కార్యనిర్వాహనాధికారి వారు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామీజికి పండ్లు, వస్త్రాలు అందజేశారు.

ఉత్సాహంగా జిల్లా స్థాయి చెస్ పోటీలు

- రాష్ట్రస్థాయి పోటీలకు నలుగురు ఎంపిక

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : కృష్ణాజిల్లా చెస్ అసోషియేషన్ ఆధ్వర్యంలో పోరంకిలోని గ్రీన్ స్కూల్‌లో జిల్లా స్థాయి ఓపెన్, ఉమెన్ చెస్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం ఉత్సాహభరితంగా జరిగాయి. పోటీలు ఎస్ఆర్ఆర్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించగా ఓపెన్ కేటగిరిలో 46 మంది క్రీడాకారులు, ఉమెన్ క్యాటగిరిలో 17 మంది పాల్గొన్నారని కృష్ణా జిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటరీ ఎన్.ఎం.ఫణికుమార్ తెలిపారు. ఉమెన్ వింగ్‌లో ఎంపికైన మొదటి నలుగురు క్రీడాకారులు ఈ నెల 25, 26 తేదీల్లో సత్యసాయి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి మహిళా చెస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో కృష్ణా జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఓపెన్ కేటగిరిలో ఎంపికైన నలుగురు క్రీడాకారులు ఈనెల 27, 28 తేదీలలో ఎన్‌టిఆర్ జిల్లాలో జరిగే ఓపెన్ చెస్ రాష్ట్రస్థాయి పోటీలలో కృష్ణా జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఓపెన్ కేటగిరిలో రుశీల్ సాయి, బి.టి.జీవితేష్, జగదీష్‌బాబు, రోహన్ .ఎస్. నలుగురు క్రీడాకారులు విజేతలుగా నిలిచారని తెలిపారు.

ఉమెన్ కేటగిరిలో....

పి.నవ్య సాహితి, పి.గీతిక, ఏ. అక్షయ, ఎం.నాగ శుభశ్రీ, విజేతలుగా నిలిచారని తెలిపారు. ఓపెన్ కేటగిరి అండర్ -7 విభాగంలో బి.గోకుల్ నందన్ రెడ్డి, అయాన్ష్ శర్మ విజేతలుగా నిలవగా, అండర్ -9 విభాగంలో ఏ.శ్రేయస్, వై.మోక్షిత్ రామ్ , అండర్ -11 విభాగంలో ఏ.సుహాష్, కె.సంవిత్, అండర్ -13 విభాగంలో పి.జయతేజ, కె.సాయి సాత్విక్‌లు విజేతలుగా నిలిచారని తెలిపారు. అండర్ -15 విభాగంలో ఎస్.జైప్రసన్న, ఎం.జితేష్ నాగ్, ఉమెన్ అండర్ -9 విభాగంలో పి.మేఘన, అండర్ -11 విభాగంలో కె.వీక్షణ, జి.వైష్ణవి విజేతలుగా నిలిచారని తెలిపారు. అండర్ -13 విభాగంలో ఎం.గీతా మాధురి, కె.కావ్యశ్రీ, అండర్ -15 విభాగంలో డోయల్ నాయుడు, విజేతులుగా నిలిచారని తెలిపారు. ఆన్‌లైన్‌లో జరిగిన పోటీలలో ఎస్.రోహన్, బి.వశిష్ఠ, శ్రేయస్, ఎం.జితేష్ నాగ్‌లు విజేతలుగా నిలిచారన్నారు. ఈసందర్భంగా సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో విజేతలకు ఎస్ఆర్ఆర్ ఛారిటబుల్ ట్రస్టు డైరెక్టర్ కె.ఈశ్వరి, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కె.శ్వేత, అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ కె.శ్రావణి, కృష్ణాజిల్లా చెస్ అసోసియేషన్ మేనేజర్ జి.రామకృష్ణ, గుడివాడ చెస్ అసోసియేషన్ మేనేజర్, టోర్నమెంట్ చీఫ్ ఆర్బిటర్ ఎం.ఈ. సుమన్ పాల్గొని విజేతలకు బహుమతులను అందచేశారు.



పశ్చిమలో పోలింగ్‌కు సర్వం సిద్ధం

253 పోలింగ్ స్టేషన్లు ఏర్పాట్లు
వెస్ట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇ.కిరణ్మయి


పశ్చిమంలో ఓ పోలింగ్ స్టేషన్ వద్ద ఏర్పాటుచేసిన టెంట్లు

ప్రజాశక్తి - వన్‌టౌన్

విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో సోమవారం జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్‌కు వచ్చే వారికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఎన్నికలను పటిష్ఠవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టామని పశ్చిమ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇ.కిరణ్మయి తెలిపారు. పశ్చిమంలో మొత్తం 253 పోలింగ్ స్టేషన్లు సిద్ధం చేశామని, సుమారు 1,518 మంది ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహిస్తారని చెప్పారు. ఈ నెల 13వ తేదీ సోమవారం ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకూ ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవచ్చన్నారు. పోలింగ్ బూత్‌ల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 350 నుండి 400 మంది పోలీసు సిబ్బంది అందు బాటులో ఉంటా రన్నారు. పశ్చి మంలో 153 సమస్యాత్మక (క్రిటికల్) పోలింగ్ స్టేషన్లను గుర్తించి, కట్టుదిట్టమైన చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. అటువంటి పోలింగ్ స్టేషన్లలో మైక్రో అబ్జర్వర్, వీడియో గ్రాఫర్‌తో పాటు ప్రధానంగా వెబ్ కాస్టింగ్ సిద్ధం చేసినట్లు చెప్పారు. ఓటు హక్కును వినియోగించుకోవటానికి వచ్చే వారికి మంచినీరు, ఎండల నేపథ్యంలో షామియానాలు సిద్ధం చేశామన్నారు.


వెస్ట్ రిటర్నింగ్ అధికారి కిరణ్మయి

పశ్చిమంలో శాసనసభకు పోటీలో 15 మంది

పశ్చిమ నియోజకవర్గం నుండి శాసనసభకు జరగనున్న ఎన్నికలలో 15 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. అందులో ప్రధాన పార్టీలైన వైఎస్ఆర్‌సిపి నుంచి ఆసిఫ్ షేక్, ఎన్‌డిఏ కూటమి తరపున భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా సత్యనారాయణ సుజనా చౌదరి, ఇండియా వేదిక నుండి సిపిఎం, కాంగ్రెస్ పార్టీ బలపర్చిన కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) తరపున జి.కోటేశ్వరరావు పోటీలో నిలవగా, మరో 12 మంది కూడా రంగంలో నిలిచారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్, వన్‌టౌన్ : హరివిల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలోని వివిధ ప్రాంతాలలో ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసినట్లు సంస్థ ఫౌండేషన్ సభ్యులు ఎం.రోహిణి కుమార్ తెలిపారు. నగరంలోని బీసెంటు రోడ్డుతో పాటు వివిధ ప్రాంతాలలో ఆదివారం ఉదయం మజ్జిగను పంపిణీ చేసినట్లు తెలిపారు. గత ఆరు వారాలుగా వేసవి సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా దాహార్తిని తీర్చేందుకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలి పారు. విజయవాడ నగరానికి ఇతర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో వస్తుంటారని అటువంటి వారు ఎండ కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి కొంత సేద తీర్చేందుకు మజ్జిగ కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. రానున్న కాలంలో కూడా తమ ఫౌండేషన్ పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలను నిర్వహించనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ శరత్ కుమార్, ఫౌండేషన్ అధ్యక్షులు ఎం.శశికాంత్, కోశాధికారి ఎం.రవికుమార్, సీనియర్ సభ్యులు ఎం.బాల సూర్యనారాయణ, ఎం.శ్రీదేవి, శివ కళ్యాణి, శ్యామల, మాధురి పాల్గొన్నారు.


మజ్జిగ పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

అమ్మంటే.. అమ్మే..

అవనంతా ప్రేమను చిమ్మే!
అవనిలో వెలిసిన ప్రత్యక్ష దేవత అమ్మే!
అనురాగాలను చూపించే నిజాయితీ బొమ్మే!
అమ్మంటే అమ్మే.. ఆనందపు హరివిల్లుల రెమ్మే!

మానవత్వాన్ని వెదజల్లే సుగంధ పరిమళమా!
మతోన్మాదులను సైతం ప్రేమించే జాలి గుణమా
ఆప్యాయత,అనురాగాలు ఎల్లప్పుడూ నీసొంతమా!
రుధిరాన్ని పాలగా మార్చి ఆకలి తీర్చిన ఓ దైవమా!

నీ గర్భగుడిలో పసి గుడ్డులో ఎదిగిన నా ప్రాణము!
పురిటి నొప్పుల బాధను తట్టుకున్న నీ దేహము!
కష్ట జీవుల చెమట చుక్కల్లో సుట్టబట్టల్లె నలిగిన జీవితము!
బిడ్డల కోసమే చేశావు నీజీవితాన్ని త్యాగము!

కనిపెంచిన దేవతవమ్మా!
పేగు బంధం నీవమ్మా!
మాతదేవతై ప్రతీ మదిలో చిరకాలం నిలిచేవమ్మా!

అమ్మంటే.. అమ్మే.
అమ్మను వర్ణించేందుకు మాటలు రాని నా మనసు పట్టు కొమ్మే!

- లింగనబోయిన హనుమంతరావు,
సెల్ : 9010710201